క్లుప్తంగా

నేడు రైతులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్

బోథ్: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సందేహాలకు సమాధానాలు ఇస్తారని వ్యవసాయ విస్తరణ అధికారి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఆయిల్ పాం రైతులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఉదయం 10 గంటలకు రైతువేదికకు రావాలని కోరారు.

'ఎమ్మెల్సీ ప్రసంగం అడ్డుకోవడం సరికాదు'

ఆదిలాబాద్‌టౌన్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి ప్రసంగాన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అడ్డుకోవడం సరికాదని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ గౌడ్, కుడాల రవీందర్‌లు ఒక ప్రకటనలో అన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై చిత్తశుద్ధి లేని కొన్ని సంఘాల చర్యను ఖండిస్తున్నామన్నారు. పీఆర్టీయూ విద్యారంగ సమస్యల పరిష్కరం కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

15 నుంచి సోయా కొనుగోళ్లు బంద్

జైనథ్: ఈనెల 15 నుంచి మార్కెట్‌యార్డులో సోయా కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు జైనథ్ పీఏసీఎస్ కార్యదర్శి గంగన్న ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు తమ వద్ద ఉన్న సోయా నిల్వలను 14లోగా మార్కెట్‌లో అమ్ముకోవాలని సూచించారు. తరువాత మార్కెట్‌లో సోయా కొనడం జరగదని, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

ఇచ్చోడ: వ్యవసాయ మార్కెట్ ఇచ్చోడ పరిధిలో సోయా కొనుగోళ్లను ఈనెల 14న మధ్యాహ్నం 2 గంటల నుంచి నిలిపివేస్తున్నట్లు సహకార సంఘం సీఈవో ఈశ్వర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం లోపు మార్కెట్ యార్డులోకి తీసుకవచ్చిన సోయాలు మాత్రమే కొనుగోళ్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

జాతరకు తరలిరండి

బోథ్: మండలంలోని నారాయణపూర్ గ్రామ సమీపంలో ఈనెల 13న నిర్వహించే భీమన్న జాతరకు భక్తులు తరలిరావాలని పూజారులు అగ్గు కిష్టయ్య, అగ్గు స్వామిలు కోరారు. జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

రక్తదానం

ఆదిలాబాద్‌టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని ఖండాలకు చెందిన క్షతగాత్రులకు కంది శ్రీనివాస రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా సోమవారం రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గణేష్ జాదవ్, ఇమ్రాన్, ఆబిద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బజార్‌హత్నూర్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, 50 శాతం ఫిట్‌మెంట్‌తో కూడిన పీఆర్‌సీని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని దేగామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బత్తుల రాంకిషన్, భూమన్న, గంగయ్య, రాజేశ్వర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

తాంసి: మండల కేంద్రంలో సోమవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోశ్ రెడ్డి సొంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ప్రజల దహార్తి తీర్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, గ్రామపెద్దలు సుధాకర్ యాదవ్, పొచ్చా రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

బోథ్: మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు సోమవారం క్షీరాభిషేకం నిర్వమించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు ఇచ్చారని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎంపీటీసీ రజియా బేగం తెలిపారు. కార్యక్రమంలో షేక్ నాజర్ అహ్మద్ పాల్గొన్నారు.

అధ్యాపకురాలికి ఉమెన్ ఐకాన్ జాతీయ పురస్కారం

బోథ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్న వల్లంభట్ల వనజకు ఉమెన్ ఐకాన్ నేషనల్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీవీ నరసింహారావు కుమార్తె, శాసనమండలి సభ్యురాలు సురభి వాణీదేవి చేతుల మీదుగా అందుకున్నారు.

జొన్నకు కత్తెర బెడద



తాంసి శివారులో సాగు చేస్తున్న జొన్న

- రాత్రికి రాత్రే పంటను నాశనం చేస్తున్న వైనం
- మందులు పిచికారీ చేసినా.. తగ్గని ఉధృతి
- ఆందోళనలో రైతులు



పురుగు ఉధృతితో దెబ్బతిన్న ఆకు

తాంసి: యాసంగిలో జొన్న సాగు చేసిన రైతులకు తెగుళ్ల బెడద పట్టుకుంది. పంటకు కత్తెర పురుగు, లద్దె పురుగు సోకి పూర్తిగా దెబ్బతిస్తున్నాయి. రాత్రికి రాత్రే పంటను నాశనం చేస్తున్నాయి. రసాయన మందులు ఇప్పటికే రెండుసార్లు పిచికారీ చేసినా... ఫలితం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వానాకాలంలో పత్తి దిగుబడి లేక ప్రత్యామ్నాయంగా జొన్న సాగుచేశారు.

పెరిగిన జొన్న సాగు..

గతేడాది యాసంగి సీజన్‌తో పోలిస్తే ఈఏడాది జొన్న సాగు వీస్తీర్ణం పెరిగింది. తాంసి, భీంపూర్ మండల వ్యాప్తంగా 6,500 ఎకరాల్లో జొన్న సాగు చేసినట్లు వ్యవసాయాధికారుల లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సులువుగా సాగుచేసే అవకాశం ఉండడంతో రైతులు సాగు చేసేందుకు ముందుకు వచ్చా రు. దిగుబడి సైతం ఎకరానికి దాదాపుగా 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు వస్తుంది. కానీ ప్రస్తుతం కత్తెర పురుగు, లద్దె పురుగు సోకడంతో దిగుబడిపై రైతులు ఆందోళన చెందుతున్నారు.

దిక్కుతోచని స్థితిలో రైతులు..

జొన్న సాగుచేసిన రైతులను కత్తెర పురుగు, లద్దె పురుగు తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. పురుగు ఉధృతి ఎక్కువగా ఉండడంతో రైతులు ఆశలు వదులుకోవాల్సిన వస్తోంది. రసాయన మందులు పిచీకారి చేసినా.. పురుగు ఉధృతి తగ్గడం లేదు. ఆకులను తింటూ.. రంధ్రాలు చేస్తున్నాయి. దీంతో పంటను ఎలా కాపాడుకోవాలని జొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు.

పురుగు ఉధృతి అధికంగా ఉంది



ఐదు ఎకరాల్లో యాసంగి సీజన్‌లో జొన్న పంట వేశాను. గత వారం రోజుల క్రితం పంట ఏపుగా పెరిగింది. వారం రోజుల నుంచి కత్తెర పురుగు ఉధృతి కనిపిస్తోంది. పంటపై దాడి చేస్తూ ఆకును మొత్తం తినేస్తుంది. వ్యవసాయాధికారులు చెప్పినా.. ఎలాంటి ఉపయోగం లేదు.

– బొంత సంతోష్ రెడ్డి, రైతు, తాంసి

రక్షణకు గుళికలు వాడాలి

ప్రస్తుతం జొన్నలో కత్తెర, లద్దె పురుగు ఉధృతి అధికంగా ఉంది. పంట రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ఏఈవోల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. పురుగు ఉధృతి అరికట్టేందుకు తావుడు, బెల్లం, నూనేతో చేసిన గుళికలు వినియోగించాలి.

– రవీందర్, ఏవో, తాంసి

పేదల సంక్షేమమే ధ్యేయం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ: పేదల సంక్షేమమే ధ్యేయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు సమాన సంక్షేమపాలన అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానకసింగ్, వీడీసీ చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఆర్ఐ నాగోరావు, రాథోడ్ సురేందర్, గులాబ్ సింగ్, లింబాజీ, కరణ్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర రోడ్డు పనులు పూర్తి చేస్తాం

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి) వరకు ఉన్న అంతర్రాష్ట్ర రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. సోమవారం భీంపూర్ మండల సరిహద్దు కరంజి(టి) వరకు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ధనోర గ్రామం వద్ద ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డితో కలిసి ప్రారంభించారు. గొల్లఘాట్, తాంసి(కె), అందర్‌బంద్ గ్రామానికి సైతం బీటీరోడ్లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజు, ఆర్‌అండ్‌బీ డీఈ సురేశ్, వైస్ ఎంపీపీ లస్మన్న, ఎంపీటీసీ భోజన్న, నాగయ్య, సంజీవ్ రెడ్డి, లింబాజీ, మహేందర్, అఫ్రోజ్, కృష్ణ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డితో కలిసి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, జెడ్పీటీసీ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొత్తం 16 మందికి అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఉమేశ్, రజియా బేగం, నారాయణ రెడ్డి, స్వామి, అల్లకొండ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

తులం బంగారం ఎప్పుడిస్తారు?

తలమడుగు: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా లక్ష రూపాయాలతో పాటు తులం బంగారం హామీ ఏమైందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలో ఖోడథ్ గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు నెలలు గడిచినా.. రైతులకు రైతుబంధు జమ చేయలేదన్నారు. జెడ్పీటీసీ గణేశ్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్, సర్పంచ్ ఆనంద్, పురుశోత్తమ్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్, పోచ్చన్న, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



నేరడిగొండ: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. సోమవారం ఖోడథ్ జెడ్పీ పాఠశాలలో నూతనంగా నిర్మించనున్న సైన్స్‌ల్యాబ్ భవనానికి ఆయన భూమిపూజ చేశారు. 13.5 లక్షల వ్యయంతో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దాత చిలుకూరి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట కాలనీవాసుల ధర్నా

కైలాస్‌నగర్: తమ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పట్టణంలోని 16వ వార్డు భగత్ సింగ్‌నగర్ కాలనీవాసులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు లేవనన్నారు. మురుగునీరు రోడ్లపై ప్రవహించి దుర్గంధం వ్యాపిస్తుందన్నారు. అర్హులైన నిరుపేదలకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

ఎండీఎం కార్మికుల ధర్నా

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, కోడిగుడ్లు, అల్పాహారం బిల్లులు విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 10వేలు గౌరవ వేతనం చెల్లించాలన్నారు. వంట గ్యాస్‌ను సబ్సీడీని ప్రభుత్వమే అందించాలని, గుర్తింపు కార్డులు, యూనిఫాంలను సైతం అందజేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, అడెల్ల, అశ్వీని, మీరబాయి, లావణ్య పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాలనీవాసులు

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి

ఎదులాపురం: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎలక్టోరల్ (ఎన్నికల) బాండ్ల వివరాలను ఎస్‌బీఐ వెంటనే వెల్లడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ డిమాండ్ చేశారు. ఎన్నికల బాండ్ల విషయంలో ఎస్‌బీఐ తీరును నిరసిస్తూ.. జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్ ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్ మాట్లాడుతూ.. ఎస్‌బీఐ బీజేపీ బ్యాంకుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. నాయకులు లంకా రాఘవులు, పూసం సచిన్, బండి దత్తాత్రి, మంజుల, లింగాల చిన్నన్న, లంక జమున, కోవ శకుంతల, పొచ్చక్క, స్వామి, ఆశన్న, ప్రభు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఎస్పీని కలిసిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్‌టౌన్: ఇటీవల ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలంను ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో పాటు కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్ భరత్, పవన్ నాయక్, రాంకుమార్, కొండ గణేష్, పండ్ల శ్రీను, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న ఎంపీపీ

ఉట్నూర్‌రూరల్: మండలంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు పర్యవేక్షించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామంలోని జాబ్‌కార్డు కలిగిన ప్రజలరు ఉపాధి పనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండల తీవ్రత ఉన్నందున పని ప్రదేశానికి నీళ్ల బాటిళ్లు తీసుకెళ్లాలని సూచించారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నార్నూర్: ఇంటింటా కుష్ఠు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈనెల 11 నుంచి 24 వరకు కుష్ఠుపై ప్రభుత్వం ఇంటింటా సర్వే చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, రాజమ్మ, ఏఎన్ఎంలు మనకుబాయి, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'అనిల్ జాదవ్‌తోనే అభివృద్ధి'

నేరడిగొండ: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నేరడిగొండ పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు పాల శంకర్ అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని వడూర్ గ్రామంలో గల సాయిబాబా మందిరం షెడ్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కళ్లెం రామకృష్ణ, ఆదుముల్ల భూషణ్, వడ్ల వెంకటరమణ, ఆడెపు శ్రీకాంత్, తెడ్డు అశోక్, స్వామి, బొలిశెట్టి రెడ్డి పాల్గొన్నారు.

'పోరాటాలతోనే సమస్యల పరిష్కారం'

ఆదిలాబాద్‌టౌన్: పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్లంబర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సందర్ల నర్సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్లంబర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అందరు కలిసికట్టుగా సమస్యల సాధన కోసం పోరాడితేనే పరిష్కరం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, రామోజీవార్ దేవిదాస్, హరీష్, మడావి గణేష్, అజయ్, అజీమ్, జాఫర్, ఖైసర్, ఆసిఫ్, రాజు, సంతోష్, శేషరావు పాల్గొన్నారు.



ప్లంబర్ దినోత్సవంలో పాల్గొన్న సభ్యులు

గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నార్నూర్: గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. సోమవారం గాదిగూడ మండలంలో పర్యటించారు. మారేగావ్ నుంచి మేడిగూడ వరకు, అలాగే పావునూర్ లొద్దిగూడ గ్రామానికి బీటీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. పిప్రి గ్రామాన్ని సందర్శించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాలేదన్నారు. ప్రధాన ప్రతిపక్షంలో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. ప్రతీ గిరిజన గ్రామానికి రోడ్డు, మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆడ చంద్రకళ రాజు, వైస్ ఎంపీపీ యోగేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూసం బాదిరావు, ఉర్వేత రుప్‌దేవ్, సామాజిక కార్యకర్త మెస్రం శేఖర్, జర్రి గ్రామపటేల్ సోము, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

బోథ్: మండలంలోని నిగిని గ్రామం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం శిఖర్ కైలాస్ టెకిడి ఆలయానికి రూ.12 కోట్లతో నిర్మించబోయే రోడ్డు నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లింబాజీ మహరాజ్‌తో కలిసి సోమవారం భూమిపూజ చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ఆలయానికి భక్తులు సునాయాసంగా వెళ్లగలుగుతారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, సురేందర్ యాదవ్, ఉమేశ్, నారాయణ రెడ్డి, స్వామి, అల్లకొండ ప్రశాంత్, రమణ రెడ్డి, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

ఉట్నూర్‌రూరల్: మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ. 10 లక్షల నిధులతో నిర్మిస్తున్న డ్రెయినేజీల నిర్మాణానికి వైస్ ఎంపీపీ దావులే బాలాజీ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కలీం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ బాలాజీ

రంజాన్ సరుకులు పంపిణీ

ఆదిలాబాద్‌టౌన్: పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు ఉండే పేద ముస్లింలకు సఫా బైతుల్ మాల్ ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓస్ సంఘ భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద వారిని గుర్తించి సరుకులను అందజేయడం జరిగిందన్నారు. దీక్షలు ఉండే వారికి ఎలాంటి ఇబ్బంది జరగకుండా సరుకులు పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షుడు మౌలాన సయ్యద్ ముబషిర్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో మహ్మద్ ముస్తఫా, హాఫిజ్ ఆరీఫ్, బషీర్ అహ్మద్, ఖాజిమ్, మంజూర్ అహ్మద్, అంజద్ ఖాన్, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఉట్నూర్‌రూరల్: పదో తరగతి విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి, ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకులు జాదవ్ రాజేశ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం మరప చంద్రభాన్, టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఉత్తం జాదవ్, ధన్‌రాజ్, నిరూప్ కుమార్, ఆత్మరాం, మీనాక్షి, సీఆర్పీ ధరంసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ఆదిలాబాద్‌టౌన్: గణిత మేధావి, ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయిత ధర్మేందర్ సింగ్ జ్ఞాపకార్థం కాల్సా ఎడ్యూకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల రణదీవెనగర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యులు సోహెల్‌సింగ్ చాహెల్, బల్‌బీర్ సింగ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా పరీక్ష రాయాలన్నారు. ధర్మేందర్ సింగ్ పనిచేసిన లాండసాంగ్వి, ఇచ్చోడ, బోరిగామ, మన్నూర్ ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలతో పాటు పలు పాఠశాలల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూపతి రెడ్డి, ఉపాధ్యాయులు బేర దేవన్న, శ్రీహరిబాబు, లక్ష్మణ్, గంగేశ్వర్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



పరీక్ష సామగ్రి అందజేస్తున్న రాజేశ్

పోషకాహారంతోనే ఆరోగ్యం

ఆదిలాబాద్‌టౌన్: పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రం టీచర్ రాధ అన్నారు. పోషణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం అంగన్‌వాడీలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషక ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. గర్భిణులు, ప్రొటీన్లు, విటమిన్లతో కూడిన ఆహారం తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పోషకాహార లోపంతో పిల్లల్లో ఎదుగుదల లోపిస్తుందన్నారు. అనంతరం కాలనీలో బతుకమ్మ, బోనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ పోషక విలువ గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్ పీ ఫరీదా, ఉజ్మా, జ్యోతి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త రాధ

క్రీడలతో మానసికోల్లాసం

బజార్‌హత్నూర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని గిరిజన క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొడం చందన్ అన్నారు. సోమవారం మండలంలోని జాతర్ల గ్రామంలో నిర్వహించిన అంతరాష్ట్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్ ప్రథమ బహుమతి కిన్వట్, ద్వితీయ బహుమతి మంచిర్యాల్, కబడ్డీ పోటీలలో ప్రథమ బహుమతి ఆదిలాబాద్, ద్వితీయ బహుమతి కిన్వట్ జట్లు గెలుచుకున్నాయి. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, ఎంపీటీసీ పెందూర్ ఈశ్వర్, మాజీ ఎంపీపీ నాగోరావ్, మాజీ జెడ్పీటీసీ బలిరాం, ప్రధానోపాధ్యాయులు పెందూర్ సుదర్శన్, మడవి కృష్ణరావ్, రవీందర్, ప్రకాష్, గంగారాం, నానం రమణ, అల్కే గణేష్ పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న క్రీడాకారులు